సెప్టెంబరు నెల

# భావపరిచయ పోటీ




బహుమతి పొందిన వ్యాఖ్య

తిప్పలెన్నెన్నో పడిపడి లేరుపరచ
తెరచుకొన్నట్టి ఆ నోరు, తిరుగులేక
మూతబడినది పాపము, మొత్తమెంతో
బిల్లుచెప్పిన డాక్టరు బిత్తరపడ।

—ఎమ్. ప్రమీల, రాజమండ్రి.

# షాడో సైకాలజీ



యర్రంశెట్టి శాయి

పెళ్ళయిన కొత్తలో జరిగిన సంగతి.

ఇంటికోసం కాకిలా తిరిగి చివరకు సత్యనారాయణపురంలో ఓ యిల్లు ఖాళీగా ఉన్నట్టు పసిగట్టాను. బయటనుంచి పిలిచేసరికి ఓ నడివయసులో ఉన్నావిడ బయటకొచ్చింది. నన్నుచూడగానే పైట సరిచేసుకొంది.

"ఏం కావాలి ?" అంది సన్నగా.

"ఇల్లుఖాళీ ఉందని తెల్సింది ... " అన్నాను నసుగుతూ.

"లోపలకు రండి ।" అంది వెనక్కు తిరుగుతూ.

వెనకే నడిచాను.

"ఇదే అద్దెకిచ్చేది — ఈ రెండు గదులూ – వెనుక వంటిల్లూ"—అంటూ ఇల్లంతా చూపించింది.

చుట్టూ కాంపౌండ్ గోడ, ఓ చిన్న సైజు తోటా ఉండటంచేత నాకాఇల్లు వదలబుద్ధికాలేదు.

"అద్దె ఎంతో చెప్పారు కాదు ।" అన్నాను.

"అరవై... ఎలక్ట్రిసిటీచార్జీ మీరేకట్టుకోవాలి!" అందామె.

కొంచెం బాధేననిపించింది.

కానీ ఇంత మంచి ఇల్లు ఇంకోటి దొరకాలంటే కొన్నినెలలు పడుతుంది. అంతవరకూ మా క్రొత్తదంపతుల మధ్య విరహం పెంచటం నాకు సాధ్యంకాని పని.

"మీకు వివాహమయిందా?" ...అడిగిందామె.

"అవునండీ! ఈ మధ్యనే ..." అన్నాను కొంచెంసిగ్గుపడుతూ.

"ఇల్లు నచ్చినట్లేనా?" ... అడిగిందామె మళ్లీ బిజినెస్‌లోకి దిగుతూ.

"ఓ! అద్భుతంగాఉంది. . .కానీ. . . అద్దె కొంచెం ఎక్కువేమోనని___"

అంటూ వెధవ నవ్వొకటి నవ్వుతూ నసిగేశాను.

"మీ ఇష్టం! మరి . . ." అంటూ వెళ్ళిపోయిందామె.

అవసరం నాది. ఇలాంటి అవసర సమయంలో పది పదిహేను రూపాయలకు మొహంచూసుకొంటే లాభం లేదు.

"సరే! ఎడ్వాన్సు ఎంతిమ్మంటారు?" అనడిగాను.

"అరవై" ..అందామె.

వెంటనే పర్సుతీసి అరువదులు లెఖ్ఖపెట్టి ఆమె కందించాను.

"సాయంత్రమే సామాను తీసుకొచ్చేస్తాను. రెండు మూడు రోజుల్లో నా భార్యకూడా వస్తుంది,..." అంటూ చెప్పి అక్కడినుంచి బయల్దేరాను. సరాసరి పోస్టాఫీసుకెళ్ళి రాజేశ్వరికి ఎక్స్ప్రెస్ డెలివరీ ఉత్తరంవ్రాసి పడేశాను.. ఇల్లు దొరికిందనీ, టెలిగ్రాంఇస్తూ వెంటనే అక్కడ రైలెక్కమనీనూ. ఆ మర్నాడు రాత్రికే టెలిగ్రాం వచ్చేసింది ఆ తరువాతిరోజు సాయంత్రంబండిలో తను వాళ్ళ నాన్నగారితో సహా వస్తున్నట్లు.

ఇల్లంతా కడిగించి శుభ్రంచేయించి ఉంచాను. సాయంత్రం స్టేషన్‌కువెళ్ళి ఎదురుచూస్తూ నుంచున్నాను రైలుకోసం గంటలేటుండటంచేత ఆరున్నరకొచ్చింది బండి. రాజేశ్వరి ఇప్పుడు మరింత అందంగా, నునుపుగా కనిపించింది నాకు. నన్ను చూడగానేసిగ్గుపడుతూ నవ్వింది. నేను మామగారు చూడకుండా ఆమెని వెక్కిరించాను. అందరం రెండురిక్షాల్లో యిల్లుచేరుకొన్నాం. ఇంటావిడ పరీక్షగా చూసింది రాజేశ్వరిని. మామగారు మర్నాడు ప్రొద్దున్నే ఏవో పొలంపనులున్నాయంటూ వెళ్ళిపోయారు. పదింటికి భోజనంచేసి ఆఫీసుకి చేరుకొన్నాను. చేరుకొన్నానే గాని మనసంతా రాజేశ్వరి చుట్టూతిరుగుతోంది. మధ్యాహ్నం పర్మిషన్ పెట్టి రెండింటికే ఇంటికొచ్చేశాను.

రాజేశ్వరీ, ఇంటావిడా ఇద్దరూ మొదటిగదిలోకూర్చుని ఏదో లోకాభిరామాయణం మాట్లాడుతున్నారు. నన్ను



చూడగానే ఇంటావిడ లేచి త్వరత్వరగా వెళ్ళిపోయింది. బయటి తలుపులు గడవేసి నా వెనుకే వచ్చింది రాజేశ్వరి... "ఏమిటి? అప్పుడే వచ్చేశారు?" అంది నవ్వుతూ.

"ఏం తెలీనట్లు!" అన్నాను చొక్కా విప్పి హాంగర్‌కి తగిలిస్తూ.

"నాకేంతెలుసు?" అంది పెదాలు బిగపట్టి.

చటుక్కున ఆమె నడుముని చుట్టివేసి దగ్గరకు లాక్కొన్నాను.

ఛీ!...ఏమిటీ వదలండి!" అంది రాజేశ్వరి సిగ్గుతో.

"ఆఫీసు నీకోసం ఎగ్గొట్టివస్తే వదలమంటావా?" మరింత గాఢంగా కౌగిలించుకొని పెదాలమీద ముద్దుపెట్టుకొన్నాను. రాజేశ్వరి ఇంక మాట్లాడలేకపోయింది. ఇద్దరం ఒకరిలో ఒకరు పూర్తిగా లీనమయిపోతున్నాం. సరిగ్గా అప్పుడే తలుపుతట్టిన చప్పుడయింది. ఇద్దరం అదిరిపడి విడివడ్డాం. తనులేచి వెళ్ళితలుపుతీసింది రాజేశ్వరి. ఇంటావిడ నుంచుని ఉందక్కడ.

"వారపత్రికలున్నాయన్నావుగా! ఓసారివ్వు!"

నాకు వళ్ళుమండిపోయింది. మాంచి రసవత్తర సమయం చెడగొట్టేసింది చాలక పైగా వారపత్రికలట.

రాజేశ్వరి తీసుకెళ్ళి ఆవిడకిచ్చింది.

దగ్గరకురాగానే మళ్ళీ చెయ్యిపట్టుకొని మీదకు లాక్కొన్నాను.

"ఛవ్! వదలండి! ఎవ్వరో ఒకరు వస్తూంటారు ..." అందామె గింజుకుంటూ.

"వస్తేఏం! మనం మొగుడూ పెళ్ళాలంకాదా?" అన్నాను ధీమాగా.

"అయినంతమాత్రాన వేళా పాళా లేదేమిటి సరసాలకి?" అంది చిరుకోపంగా. అంటూనే నాకు చక్కలిగింత పెట్టి, వదిలించుకొని వెళ్ళి తలుపులు తీసేసింది.

ఏంచేయలేక చూస్తూ ఊరుకుండిపోయాను. ఇంటావిడ మా తలుపుకెదురుగ్గానే జామచెట్టుక్రింద కూచుని పత్రిక చదువుకొంటోంది. ఆమెకు ఒకే ఒక్క కొడుకు ఏడెనిమిదేళ్ళుంటాయి వాడికి. భర్త చనిపోయికూడా షుమారుగా అంతేకాలం అవుతుందట. రాజేశ్వరి సేకరించిన విషయాలివి.

ఆ సాయంత్రం రాజేశ్వరీ, నేనూ సినిమాకెళ్ళి తిరిగివచ్చాం. మేం వచ్చేవరకూ ఇంటావిడ మేలుకునే కూర్చుంది ఆరుబయట వెన్నెల్లో. ఇద్దరం భోజనంచేశాం సినిమాలో సంగతులు చెప్పుకుని నవ్వుకొంటూ.

"అంతలావు హీరోయిన్ని ఎంత తేలిగ్గా పైకెత్తేశాడో హీరో?" అంది రాజేశ్వరి నవ్వుతూ.

"పెద్ద కష్టమేముందీ! కావాలంటే

నేర్పేసి చూపిస్తా చూడు!" అంటూ ఆమెని రెండుచేతులమీదకూ బలవంతంగా ఎత్తేశాను.

"ఛీ! వదలండి...తలుపులన్నీ తీసే ఉన్నయి ..." అంది చేపలాకొట్టుకొంటూ.

అలాగే ఎత్తుకొచ్చి మంచంమీదపడేసి ప్రక్కనే వంగిపోయాను. గట్టిగా అదిమిపట్టి పెదాలమీదకు వంగాను.

కెవ్వున కేకవేసింది రాజేశ్వరి.

"ఏమిటీ ?" అన్నాను ఖంగారుగా లేచినుంచుని.

విరగబడి నవ్వుతోంది నన్నుచూసి.

"ఆటలు పట్టిస్తున్నావన్నమాట !" అన్నాను కోపంగా. వెళ్ళి తలుపులువేసి వచ్చాను.

"లైట్ తీసేయండి!" అంది నవ్వుతూ.

"ఛస్తే తియ్యను..."

'తియ్యకపోతే నాదగ్గరకురాకండి...' నన్ను చేతులతో తోసివేస్తూ బిగ్గరగా నవ్వింది.

సరిగ్గా అప్పుడే తలుపుతట్టిన చప్పుడయింది. ఉక్కిరిబిక్కిరయి సర్దుకువెళ్ళి తలుపుతీశాను. ఇంటావిడనుంచుని ఉందక్కడ.

"లైట్లు ఆర్పటం మర్చిపోయినట్లున్నారని పిలిచాను..." అంది.

"వ్యంగ్యంగా ధ్వనించింది నాకామాట..."

"ఓ...అవునవును..." అంటూ నసిగేసి లైటార్పివేశాను.

"ఈవిడెక్కడ దాపురించిందే మన ప్రాణానికి ..." కోపంగా అన్నాను రాజేశ్వరితో.

"నేను ముందేచెప్పాను..." అంది రాజేశ్వరి చిరాగ్గా.

తెల్లారుజామున అయిదింటికే మళ్ళీ తలుపులుబాదిన చప్పుడు వినిపించింది. నా చేతుల్నుంచి విడిపించుకొని వెళ్ళి తలుపుతీసింది రాజేశ్వరి.

"త్వరగానీళ్ళుపట్టేయమ్మా!లేకపోతే పంపు పోతుంది మళ్ళీ..."

అంటూ ఆవిడగొంతు వినిపించింది. రాజేశ్వరి హడావుడిగా బిందె తీసుకొని పెరట్లోకెళ్ళిపోయింది. నాకు ఇంటావిడమీద విపరీతమయిన కోపంవచ్చిందిగానీ చేసేదిలేక ఊరుకుండిపోయాను. ఆ తరువాతకూడా ఆవిడ బాధేమీ తగ్గలేదు. రానురాను రాజేశ్వరికూడా ఆవిడగురించి గొణగటం మొదలుపెట్టింది.

ఓరోజు మా ఆఫీసులో గుమస్తా లక్ష్మణరావుతో కాంటీన్ కెళ్ళాను. మాటల్లో "మీఇల్లెక్కడ ?" అనడిగాడతను. గుర్తులుచెప్పానతనికి.

"హరి ! రత్నాధరిగారింట్లోనా ?" అన్నాడు ఆశ్చర్యంగా.

అవునన్నాను.

అతను గట్టిగా నవ్వేశాడు.





''ఎలావుంది ఇల్లు ?" అన్నాడు అదోరకంగా,

''ఇంటికేం?బాగానేఉంది!''అన్నాను.

"నేననేది ఇంటావిడగురించి !" అన్నాడు రెట్టిస్తూ.

కొంపతీసి ఆవిడకున్న ఆ తలుపులు తట్టే దురలవాటు గురించి ఇతనికి తెలుసా? అని అనుమాన మొచ్చింది.

"నేను కొంతకాలం ఆ వాటాలో ఉన్నాను..." అన్నాడు లక్ష్మణరావు.

"అలాగా !" అన్నాను ఆశ్చర్యంగా.

"అవును గురూ ! ఆవిడ బాధ పడలేక ఇల్లుమార్చేశాను. మొదట్లో "నాకు తెలియదు. మాంచి రొమాన్సులోఉండగా ప్రతిరోజూ తలుపుతట్టేది. ఓరోజు అనుమానమొచ్చి తలుపుతెరచిచూస్తే బయటపడగ్గది కిటికీ సందుల్లోంచి లోపలికి చూస్తూ కనిపించింది..."

నాకు చెమటలు పట్టినయి.

"ఆవిడేనా ?"

"సాక్షాత్తూ ఆవిడే !"

''మరేంచేశావ్ ?"

ఆదివారం మీ యింటికి వస్తాను. ఈ నా రాక నీకు సంతోషమనే నావుద్దేశం..

రాము.

పట్టుమని పాతిక మాటలేనా లేని ఆ వుత్తరాన్ని పదే పదే చదువుకుంది. రెండుగంటలనుంచీ చదువుతూనే వున్నా వుత్తరం పూర్తయినట్టనిపించటంలేదు కమలకి.

ఆ రోజుల్లో కూడా సరిగ్గా అలాగే మాట్లాడేవాడు గంటలతరబడి కూచున్నాక ఏదో వోపొడిమాటో...వో చిన్న వాక్యమో అనేవాడు. అది ఆ రోజంతా తనని వేటాడేది. ఆ మాట ఆలంబనగా ఎన్నో అందమైన వూహలు . . . ఆలోచనలు సాగేవి.

"ఈ నా రాక నీకు సంతోషమనే నా వుద్దేశం" మరోసారి విడిగా ...వుత్తరంలోని ఆ వాక్యాన్ని చదువుకుంది కమల.

రామారావు వస్తున్నాడన్న వార్త వుత్సాహం కలిగించినా, కలగాల్సినంత ఆనందం కలగలేదని కమల మనసుకి స్పష్టంగా తెలుస్తోంది. పెళ్ళయిన యీ ఆరేళ్ళగా ఎన్నోసార్లు అనుకుంది ఒక్కసారి రామారావునిచూస్తే బాగుణ్ణని. కాలేజీరోజుల్లో మాట్లాడుకున్నట్టు ఆనందంగా ఒక్కగంటేనా అతనితో మనసు విప్పి మాట్లాడితే బాగుణ్ణని. ఎవరో వాళ్ళూ, వీళ్ళూ చెప్పటమే. యిక్కడున్నాడనీ...అక్కడున్నాడనీ...అంతే కాని ఏడాది ఏడాదికి అతను మంచి పొజిషన్లోకి వెడుతున్నాడన్న వార్తవిన్నప్పుడల్లా సంతోషపడేది. "దూరంగా వున్న మనిషిని తలచుకొని సంతోషపడుతున్న తనకి అతను కళ్ళెదురుగా వస్తుంటే సంతోషంకాదు ..." అనుకుంది.

మనసులోని బెరుక్కి ముసుగేయాలని ప్రయత్నం ఎన్నిరకాలుగా ధైర్యంకూడగట్టుకుందామన్నా బెరుగ్గానేఉంది. లేచింది .... యిల్లంతా కాస్సేపు తిరిగి మళ్ళీ కూచుంది ... ఎందుకో తెలియకుండానే నాలుగైదుసార్లు వీధరుగుమీద కెళ్ళి వచ్చింది.

భర్త ఎన్నిగంటలకి యింటికొస్తాడో తెలియదు. వచ్చినప్పుడు మూడ్ ఎలా వుంటుందో తెలియదు. చిరాగ్గావుంటే .. వుత్తరం వెంటనే చూపించటం కుదరదు .... చూపించకపోతే ఎల్లుండి యింట్లోకి...

ఆలోచనని మరి ముందుకు సాగనియ్యలేదు. కమల .... కల్పించుకున్న ఆనందం కరిగిపోయేలా వుంది.

ఏమీ తోచనప్పుడు .... సాగుతున్న ఆలోచన యిబ్బందిగా ఉన్నప్పుడు తరచుగా చేసేపనే చెయ్యటం మొదలెట్టింది కమల .... యిల్లంతా కొలుస్తున్నట్టు అంగుళం అంగుళం పరికించి చూట్టం ఆ పని .... వెల్లవెలిసిపోయి అడుసు రాలుతున్న గోడల్ని చూసింది .... కొంచెం పెద్దమాసికల్నికప్పుతూ యింటి





అందాన్ని కాపాడుతున్న కేలండర్లని చూసింది. కూర్చున్న మంచంకోడుని.. పాతపెట్టెని .... గుమ్మంలోంచి కనపడినంతవరకూ వంటింటిని ... చీకటి చీకటిగా, యింటికప్పుని పట్టుకు వేళ్ళాడే అటకని మార్చి మార్చిచూసింది.

చాలాసార్లు అది యిల్లులా అనిపించలేదు కమలకి .... యిద్దరు మనుషులు యిరుగ్గా వొళ్ళంతా ముడుచుకుని గడపటానికి పనికొచ్చే గూడు...." అనుకుంది చాలాసార్లు.

ఆ గూటిలో మనుషుల కదలిక్కే కాదు, ఆలోచనలక్కూడా యిరుకే. తప్పనిసరై అద్దెకుంటున్న ఆ ఒకటిన్నర గదియిల్లు అస్తమానం తమ ఆర్థిక పరిస్థితిని గుర్తుచేస్తూనే వుంటుంది. పరిధి దాటి ఆశలు, వూహలు ఎక్కడసాగుతాయో అని అస్తమానం జాగ్రత్తగా కాపలాకాస్తూనే వుంటుంది.

అప్పెక్కడా దొరక్క భర్త మరీ చిరాగ్గా వున్నప్పుడు....అతనిబాధచూళ్ళేక తను బేలన్స్ పోగొట్టుకుని గట్టిగాదెబ్బలాడుకున్నప్పుడు ....మరీ నిరాశ తనని కమ్ముకుంటోదన్నప్పుడు....ఆ గూటిలో యిరకు భరించలేనంతగా పెరిగినప్పుడు . . .తన వూహలకి గడిచిపోయిన రోజుల్లోని కొన్ని రంగుల్ని సాయంగా తెచ్చుకుంటుంది కమల. గూడుపెద్దది ఎలాగా అవదు కాబట్టి తనే పక్షిలా చిన్నదైపోయి, మనసుని సరిపెట్టుకుని... ఒంటిరెక్కపక్షిలా పాతఆలోచనలతో కాస్సేపు ఎగిరి. . .ఎగిరి తిరిగి అయింటిలో స్థిమితపడుతుంది. అలా ఒంటిరెక్కతో ఎగరటానికి ప్రయత్నంచేసినప్పుడల్లా గుర్తొచ్చేది రామారావే.

ఎప్పుడేనా ఏదేనా గొడవొచ్చి తను కాస్సేపు సీరియస్‌గా వుంటేచాలు. ఏదో అదనుచూచి చిత్రంగా నవ్వేవాడు రామారావు. అదిచూచి తనూ నవ్వేది.

"జీవితంలో కష్టాలువస్తాయి కమలా ... కాని యిద్దరు మనుషులు, కూడబలుక్కుని వాటిని చూచి నవ్వేస్తే ఎటువంటి యిబ్బందేనా పారిపోతుంది తెలుసా..." అనేవాడు.

ఆ రామారావు రావటానికి యింకా రెండురోజులు గడవాలంటే ఆతృతగా లేదు. రెండురోజులు అవే గడుస్తాయిలే అన్నట్టుంది మనసుకి. అలా అనిపించటానికి కారణం తెలుసు కమలకి.

ఆ రోజుల్లో అనుకున్న టైముకి ఒకళ్ళ నొకళ్ళు చూసుకోవటం అయిదు నిముషాలు ఆలస్యమైతే పిచ్చెక్కినట్టుండేది. మరో ధోరణుండేదికాదు. ఏదో యిబ్బందివల్ల రావటం ఆలస్యమైందిలే అన్న ఆలోచనుండేదికాదు . . . అంత అవసరంగా మాట్లాడుకునే ముఖ్యవిషయాలూవుండేవి కావు.

కాలేజీకి కొంచెందూరంలో... కాలవ మలుపు తిరిగేచోట...లాకులదగ్గర

...ఆ చోటు బాగాగుర్తే—ఎన్నోకలల్లో యీ నాటికీ ఆచోటు చూస్తూనేవుంది.

ఆ రోజు తను ముందొచ్చింది. రామారావు పది నిముషా లాలస్యంగా వచ్చాడు. ఎంతకీ తను మాట్లాడకపోతే తనచేతివేళ్ళవైపే చూస్తూ కూచున్నాడు.

"ఆ వేళ్ళస్పర్శ ఎంత మృదువుగా వుంటుందో నేనూహించుకోగలను.

అలాంటి వేళ్ళకి ఏమాత్రం కష్టం కలిగించటం నాకిష్టంలేదు ... లేకపోతే యీ ఆలస్యానికి చెంపదెబ్బలు తినుండే వాణ్ణి..." అన్నాడు సీరియస్‌గా అలాగే చూస్తూ...

అలా ఎన్నిరోజులో...ఎన్నికబుర్లో ...జీవితం అలా గడిపిన వుత్సాహంలో ఆ ఏడు తన పి. యు. సి. పరీక్షపోయినా పెద్దగా బాధపడలేదు తను. అక్కడితో చదువుఆగిపోయింది. ఆ ఏడే రామారావు వాళ్ళనాన్నగార్కి ట్రాన్స్‌ఫర్ అవటం వల్ల ఆ వూరు వదిలి వెళ్ళిపోయాడు రామారావు...

వీధి తలుపు చప్పుడయితే మంచం మీంచి వులిక్కిపడి లేచింది కమల. ఆ పిలుపు బాగా తెలుసున్నదే... భర్త పిలుపు...

ఓ అరగంట తటపటాయింపు తర్వాత అదురుతున్న గుండెతోనే వుత్తరం చూపించింది కమల.

ఉత్తరంచూసి మాధవరావుకాస్సేపేం మాట్లాడ లేదు. ఉత్తరంతిరిగి యిచ్చేస్తూ .... నీరసంగా నవ్వాడు.

"కంగారుపడకు — ఎలా గోలా ఎక్కడైనా పది రూపాయలు అప్పు తెస్తాలే అన్నాడు.

పెద్దబరువు దిగిపోయినట్టనిపించింది కమలకి.

*   *   *

ఆదివారం ప్రొద్దున్న వంటచేస్తూ ఆయిదారుసార్లు తన చేతివేళ్ళు పరీక్షగా చూసి నవ్వుకుంది కమల. కాస్సేపు వొంటిరెక్క వూహల్తో యిల్లంతా ఎగిరింది. వంటమధ్యలో ఖాళీదొరికినప్పుడల్లా వీధరగుమీదికెళ్ళివచ్చింది. మాధవరావు బద్ధకంగా పడుకున్నాడు.

ఇంటిముందు రిక్షాఆగిన చప్పుడువిని ఒక్కుదుటులో లోపలినుంచి పరిగెత్తుకొచ్చింది కమల.

రిక్షాలోంచి రామారావు, ఆవిడా యిద్దరూ దిగారు. మాధవరావుకూడా లేచి గుమ్మందాకా వచ్చాడు.

"కొంచెం లావయ్యాడు ...."

అనుకుంది కమల రామారావునిచూస్తూ ...ఫుల్‌సూటులో వున్నాడు.


"రా లల్లీ ...." అంటూ ఆవిడతో లోపలికొస్తూనే ..." ఎలావున్నావు కమలా?" అన్నాడు.

"బాగానే వున్నాను." అంటూ నవ్వింది కమల.

"మా ఆవిడ ...లలిత" అంటూ పరి








చయంచేశాడు. మాధవరావు పరిచయం కూడా అయ్యాక కాఫీలు తేవటానికి లోపలికెళ్ళింది కమల.

భోజనాలయ్యే లోపల గడచిన రెండు గంటలూ తన వుద్యోగ అనుభవాలు, తను తిరిగిన వూళ్ళగురించి ఏదేదో చెపుతూనేవున్నాడు రామారావు. ఇంట్లో ఏమూలవున్నా వాటన్నింటినీ వింటూనే వుంది కమల. రామారావు భార్యకూడా చాలా కలుపుగోలుగా మాట్లాడుతోంది.

పిల్లల గొడవవచ్చి...తనకి యిద్దరు పిల్లలని...వాత్తేరులో వాళ్ళ అమ్మమ్మ దగ్గరున్నారని ... అక్కడికే ప్రయాణమని చెప్పాడు రామారావు...

పలకరించినవాటికి సమాధానం చెప్పటంతప్ప పెద్దగా ఏం మాట్లాడలేదు మాధవరావు. భోజనాలైత కాస్సేపటికి సిగరెట్లు తీసుకొస్తానని బైటికెళ్లాడు. ఆ సమయంలోనే కమల నడిగాడు రామారావు..."ఏమిటి మీ ఆయన చాలా డిప్రెస్‌డ్‌గా వున్నట్టు కనబడుతున్నాడే... "అని..."అబ్బే ఏంలేదు.. మామూలు యిబ్బందులే..." అని దాచేయబోయింది కమల.

రామారావు భార్య బడలికవల్లేమో కునుకు తీస్తోంది.

"నాతో చెప్పకూడదన్న మాట... అప్పుడే అంత పరాయివాణ్ణయిపోయానన్నమాట..." అన్నాడు రామారావు నెమ్మదిగా.

కమలకి బాధనిపించింది. ఏవేవో మనసులో గజిబిజిగావున్న వూహాలన్నీ చెప్పేసుకోవాలనిపించింది. తను మరీ నిరాశగా వున్నప్పుడు...తను ధైర్యం

పుంజుకోటానికి చేసేప్రయత్నాలు... గుర్తుతెచ్చుకునే తమిద్దరి పాత విషయాలు . . . అన్నీ చెప్పుకోవాలనిపించింది. నెమ్మదిగా చివరికి భర్త సంగతి చెప్పటం మొదలెట్టింది.

"ఆయన పనిచేసే ప్రయివేటు కంపెనీలో గొడవలుజరిగాయి. ఈయన చేతిలో అస్తమానం కేష్ వుంటుందట... ఏదోలెఖ్ఖలగొడవల్లో ఆరువందలు ఎకౌంట్ తేలక ఈయన్ని కట్టమంటున్నారు. లేకపోతే వుద్యోగం లోంచి తీసేస్తామంటున్నారు. అసలే నూటయాభైరూపాయలజీతం తక్కువ. దానికితోడు రెండునెలలనుంచి జీతాలు రావటంలేదు . . ." అంటూ మాధవరావు డల్‌నెస్‌కి కారణాలు వివరంగా చెప్పింది.

అన్నీవిని ఏవేవో ధైర్యం చెప్పాడు రామారావు.

"నీకు జీవితంలో ఏమాత్రం కష్టం తెలియకుండా చూసుకోవాలనుకున్నాను.. మనదురదృష్టం ..." అన్నాడు. చివరికి—

ఆతర్వాత గడిచిన మరికొంచెం సమయంలో—

"నువ్వుమరీ నీరసపడిపోయావని. . ఇదివరకటి చలాకీతనం నీలో లేదని..." ఏవేవో — పొడిమాటలుతప్ప—రామారావేంమాట్లాడలేదు.

ఆ మాటలు వింటుంటే కమలకి రామారావు మాటతీరులో ఏదో మార్పొచ్చినట్లు కనిపించింది. ఆరేళ్ళ తర్వాత చూస్తోంది తను. ఆమాత్రం మార్పుసహజం—అని సరిపెట్టుకుంది మళ్ళీ.

* * *

వంటింట్లోంచి వస్తూ గబుక్కుని ఆగిపోయింది కమల...రామారావు భార్యతో నెమ్మదిగా అన్నా ఆమాటలు చెవిని పడ్డాయి. తలంతా దిమ్మెక్కినట్టనిపించింది కమలకి. ఇంటికప్పు కూలిపోయినట్టనిపించింది.


"వీళ్ళేదో కులాసాగా వున్నారనుకున్నాను ... తలమునిగే యిబ్బందుల్లో వున్నారు. కోటుజేబులో డబ్బు ఎవరూ చూడకుండా తీసి సూట్‌కేసులో దాచేయి. మరీ అంత మొహమాటం లేకుండా అడగరనుకో—మనజాగ్రత్తలో మనం వుండటంమంచిది. లేకపోతే తర్వాత ఖిరుకున పడాల్సివస్తుంది."

అప్పుడే వీధిలోంచి లోపలికొస్తున్న మాధవరావుని చూచి లోపలికెళ్ళిపోయింది కమల.

సాయంత్రం బండికి ప్రయాణమైన రామారావుని మొహమాటానికైనా యింకో రోజుండమనటానికి మనసొప్పలేదు కమలకి. వాళ్ళొస్తున్నారని మాధవరావు తెచ్చిన అప్పు యింకా రెండు రోజులొస్తుంది వాళ్లన్నా . . .








"స్టేషన్‌వరకూ వెళ్ళిరానా . . ." అన్నాడు మాధవరావు . . . "అక్కర్లేదంది" కమల.

* *

బెడ్‌లాంప్ వెలిగించొచ్చి ముభావంగా పడుకున్న కమలనిచూచి . . .

"బాధపడుతున్నావా . . ." అన్నాడు మాధవరావు. ఏంమాట్లాడకుండా మాధవరావుకి దగ్గరగాజరిగి పడుకుంది.

"ఆయనన్న మాటలు నేనూ విన్నాను ... మనపరిస్థితి అలాంటిదైనప్పుడు వాటికి మనంపెద్దగా బాధపడకూడదు . . . ఎప్పుడూ యిలాగే వుండంగా ... మనిద్దరం కలిసికట్టుగా ధైర్యంగా వుంటే . . ." అన్నాడు తిరిగి మాధవరావు.

"అదికాదు . . . అందుకుకాదు..." అంటూ తడబడింది కమల.

"నాకుతెలుసు కమలా . . నీకు నీ కాలేజీ రోజుల రామారావే తెలుసు. జీవితం ఎప్పుడూ ఒకలాగే వుండదు. మనిషికి...ఆ వయసులో తియ్యటిమాటలే తప్ప. . ,బతుకులోని యిబ్బందులుడబ్బు నడిపేజీవితం... అదితీసుకొచ్చేలోభాలు తెలియవు..."

ఇంకేం మాట్లాడాలనిపించలేదు కమలకి. తను అప్పుడప్పుడు కష్టపడి గతాన్ని గుర్తుతెచ్చుకుని వూహల్లో ఎగిరే వొంటిరెక్క బతుకు యింత తనకి అవసరం లేదనుకుంది.

——